మట్టపల్లిలో వైభవంగా నృసింహుడి కల్యాణం

స్వామివారి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, ఆగస్టు 17 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నృసింహుడి నిత్యకల్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి, పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

తిరుమలగిరి(తుంగతుర్తి), ఆగస్టు 17 : సిద్దిపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ వర్గాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరచకాలు ఎక్కువయ్యాయని, ప్రజలు వీటన్నింటిని గమనించి తగిన బుద్ధి చెప్తారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మార్చిన కాంగ్రెస్

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

డి.కొత్తపల్లిలో పావని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, రవీంద్రకుమార్, చిరుమర్తి, బీఆర్ఎస్ నేత ఒంటెద్దు నర్సింహారెడ్డి

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 17 : రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రావణ కాష్ఠంగా మార్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో తండ్రిపై జరుగుతున్న దాడిని చూసి కుప్పకూలి మృతి చెందిన పావని కుటుంబ సభ్యులను శనివారం ఆయన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నేత ఒంటెద్దు నరసింహారెడ్డితో కలిసి పరామర్శించి పావని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దాడులు పెరిగిపోయాయన్నారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా నిస్తేజమైపోయిందని, కాసం సోమయ్య కుటుంబంపై దాడి హేయమైన చర్య అన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తిపై కర్రలు, రాడ్లతో దాడి చేయడం బాధకరమన్నారు. కాంగ్రెస్ నాయకుల అనుమతులతోనే కేసులు, దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పదేళ్ల తరువాత రాష్ట్రంలో చైన్స్ స్నాచింగ్, దొంగతనాలు, రహదారిపై దోపిడీలు జరుగుతున్నాయని విమర్శించారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, కేసీఆర్ కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ అగమ్యగోచరంగా మారుస్తుందని మండి పడ్డారు. ఎలాంటి రాజకీయ కక్షలు, దాడులు జరుగకుండా పదేళ్ల పాటు సస్యశ్యామలంగా బీఆర్ఎస్ పాలించిందని గుర్తు చేశారు. కాసం సోమయ్యపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు యారాల నరసింహారెడ్డి, కూరం వెంకన్న, మంచినీళ్ల మహేందర్, గ్రామాశాఖ అధ్యక్షుడు పడిశాల పెద్ద లింగయ్య, సంపటి అశోక్, తంగెళ్లపల్లి సతీశ్, గైగుళ్ల అంజయ్య, ఉప్పలయ్య, గంగయ్య, ఎల్లయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

నల్లగొండలో అగ్రిషోలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, వేదికపై మండలి చైర్మన్ గుత్తా, మంత్రి కోమటిరెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీఎల్ఆర్, కలెక్టర్ నారాయణరెడ్డి, రైతుబడి నిర్వాహకుడు రాజేందర్‌రెడ్డి

వరికి బదులు వాణిజ్య పంటలు సాగు చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- వ్యవసాయ రంగంలో నూతన మార్పులు, యాంత్రీకరణ రావాలి
- శాసన మండలి చైర్మన్ గుత్తా, మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ, ఆగస్టు 17 : రైతులు వరికి బదులుగా వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. టెక్నికల్ సమస్యలతో రాష్ట్రంలో 10వేల నుంచి 12వేల మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో రైతుబడి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అగ్రిషోను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తమ ప్రభుత్వం మూడు విడుతల్లో 22లక్షల మందికి రూ.18వేల కోట్లు మాఫీ చేసిందన్నారు. రెండు లక్షలకు పైగా రుణం తీసుకున్న రైతులు అదనపు సొమ్మును బ్యాంకులో చెల్లిస్తే వెంటనే రూ.రెండు లక్షలు వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. నల్లగొండలో ఫ్లోరైడ్‌ను రూపుమాపాలనే ఆలోచనతోనే ఎస్ఎల్‌బీసీని తీసుకొచ్చామని, అది ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందన ఏఎమ్మార్పీని అమలు చేసి సాగు, తాగునీరు ఇస్తున్నామని తెలిపారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రంగంలో ఇంకా నూతన మార్పులు, యాంత్రీకరణ రావాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని మూడేండ్లలో పూర్తి చేసి సాగు నీరు అందిస్తామన్నారు. రైతు బడి నిర్వాహకుడు జూలకంటి రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


అగ్రి షోలో జీనెక్స్ సీడ్స్ స్టాల్‌ను పరిశీలిస్తున్న మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే వీరేశం

నిందితులను కఠినంగా శిక్షించాలి

- కోల్‌కతాలో డాక్టర్‌పై లైంగిక దాడి, హత్యకు నిరసనగా ర్యాలీలు
- ఓపీలు బంద్ పెట్టి రోడ్డెక్కిన వైద్యులు

కోదాడలో డీఎస్పీ శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న వైద్యులు

సూర్యాపేట టౌన్ : కోల్‌కతాలో డాక్టర్‌పై జరిగిన లైంగికదాడి, దారుణ హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోషియేషన్ పిలుపు మేరకు పట్టణంలో శనివారం వైద్యులు భారీ ర్యాలీ నిర్వహించి, మానవ హారం చేపట్టారు. పట్టణంలోని అన్ని దవాఖానల్లో ఓపీ సేవలు నిలిపి వేసి వైద్యులు, సిబ్బంది రోడ్డెక్కి నిందితులను కఠినంగా శిక్షించాలని నిరసన తెలిపారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ దవాఖన నుంచి కల్నల్ సంతోశ్ బాబు చౌరస్తా మీదుగా పూల సెంటర్, పీఎస్ఆర్ సెంటర్, రాఘవ ప్లాజా, శంకర్ విలాస్ సెంటర్, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. జూనియర్ డాక్టర్లు, మెడికల్ కళాశాల, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- కోదాడటౌన్ : దాడుల నుంచి డాక్టర్లను రక్షణ కల్పించాలని పట్టణ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఐఎంఏ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మీప్రసాద్, డాక్టర్ అశోక్‌కుమార్, జాస్తి సుబ్బారావు, బీవీఎస్ ప్రసాద్, కొత్త మాస్ జనార్దన్, దశరథ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్.భాస్కర్‌రావు పాల్గొన్నారు.
- అనంతగిరి : మండల పరిధిలోని త్రిపురవరం హీహెచ్‌సీ వైద్యురాలు లక్ష్మీప్రసన్న నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ప్రైవేట్ దవాఖానల్లో ఓపీలు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ దవాఖానాల్లో సేవలు అందించినట్లు తెలిపారు.
- తిరుమలగిరి(తుంగతుర్తి) : తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆరోగ కేంద్రం ఎదుట వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.
- హుజూర్‌నగర్ : పట్టణంలోని ఏరియా, ఈఎస్ఐ దవాఖానల్లో వైద్యులు, సిబ్బంది ఓపీ సేవలు నిలిపివేసి వేర్వేరుగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్లు వనజ, ఈఎస్ఐ వైద్యులు నాగేందర్, శివశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- హుజూర్‌నగర్ రూరల్ : కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల నాగరాజు, పీహెచ్ఎన్, ఎంపీహెచ్ఎస్, ఆశలు, కార్యకర్తలు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.
- నేరేడుచర్ల : పట్టణంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చందబోయిన లక్ష్మి, నాయకులు పావని, రేష్మ, మరియ్య, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.
- బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి 200 మంది మహిళలతో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, రెడ్‌క్రాస్ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, స్పూర్తిక్లబ్ మాజీ చైర్మన్ మద్ది హైమావతి, కల్నల్ సంతోశ్‌బాబు తల్లి మంజుల, పిశిక సువర్ణ, మోత్కూరి స్వప్న, మంజుల, కవిత, ఇందిర, రుచిత, మౌనిక, రేణుక పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : పీహెచ్‌సీ ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

- హుజూర్‌నగర్ రూరల్ : కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. హుజూర్‌నగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పశ్య మల్లీశ్వరి, పిచ్చమ్మ, సుజాత పాల్గొన్నారు.
- మోతె : మండల కేంద్రంలో వైద్యాధికారి వై.

గరిడేపల్లి మండల వాసికి పోస్టల్ అసిస్టెంట్ ఉద్యోగం

నాగలత

నేరేడుచర్ల(గరిడేపల్లి), ఆగస్టు 17 : మండల పరిధిలోని కీతవారి గూడెం గ్రామానికి చెందిన గుండు మధు భార్య నాగలత ఇటీవల విడుదలైన పోస్టల్ పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రీజియన్‌లో 38వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ పోస్టల్ ఉద్యోగం సాధించింది. సర్వారం గ్రామానికి చెందిన దొంతగాని వెంకయ్య-నర్సమ్మ కుమార్తె అయిన ఈమె ఇప్పటికే పోస్ట్ ఉమెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నది. నాగలతను బంధుమిత్రులు, అధికారులు అభినందించారు.

పశుపోషణపై అవగాహన పెంపొందించుకోవాలి : డాక్టర్ పెంటయ్య

లబ్ధిదారులకు పశుపోషణపై అవగాహన కలిగిస్తున్న డాక్టర్ పెంటయ్య

కోదాడ రూరల్, ఆగస్టు 17 : మహిళ శక్తి పథకంలో పాడి పశువుల పెంపకానికి ఎంపికైన లబ్ధిదారులు పశుపోషణపై అవగాహన పెంపొందించుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని ప్రాంతీయ పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య అన్నారు. మండల పరిధిలోని చిమిర్యాల రైతు వేదికలో కోదాడ, అనంతగిరి మండలాలకు చెందిన 105 మంది లబ్ధిదారులకు పశువుల మేత, దాణ, కొట్టం, పశుగ్రాసాల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం గోవింద్, డాక్టర్ మధు, స్త్రీనిధి మేనేజర్ నాగమణి, ఏపీఎంలు వీరబాబు, పబ్బతి లక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణలపై ఎన్ఎస్పీ డీఈకి ఫిర్యాదు


ఎన్ఎస్పీ డీఈకి ఫిర్యాదు చేస్తున్న సురేశ్

కోదాడ రూరల్, ఆగస్టు 17 : మండల పరిధిలోని కూచిపూడి గ్రామ శివారులో అంతర్ గంగా వాగుపై అనుమతులు లేకుండా బిడ్జి నిర్మాణానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ శెట్టి సురేశ్ శనివారం ఎన్ఎస్పీ డీఈకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమానులు, ఎన్ఎస్పీ అధికారుల అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శెట్టి వెంకటనారాయణ, రమేశ్, ముత్యం సతీశ్ పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌కు బోర్ మోటార్ బహూకరణ

పాలకవీడు జడ్పీహెచ్ఎస్‌లో పాఠశాలలో బోర్ మోటార్‌ను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

పాలకవీడు, ఆగస్టు 17 : పాలకవీడు జడ్పీహెచ్ఎస్‌లో 1985-86లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు బోర్ మోటార్ అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఇంజమూరి కాటయ్య శనివారం తెలిపారు. పాఠశాలలో తాగునీటి ఎద్దడి ఉందని తెలిసి పూర్వ విద్యార్థి సజ్జాపురం గ్రామానికి చెందిన ఎరగొర్ల సైదులు సొంత ఖర్చుతో బోర్ వేయించగా.. వేరే పూర్వ విద్యార్థులు మోటార్ అందించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల తరపున వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బాలికలు ఉన్నత లక్ష్యంతో చదువాలి

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కు రాఖీ కడుతున్న విద్యార్థినులు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 17 : బేటీ బచావో.. బేటీ పడావో అవగాహన కార్యక్రమంలో భాగంగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ కార్యాలయంలో సూర్యాపేట జడ్పీ పాఠశాల విద్యార్థినులతో కలిసి శనివారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత లక్ష్యంతో చదివి జీవితంలో మంచి స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. బాలికల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఎస్పీ, పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టారు. అనంతరం స్వీట్లు పంచి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, జిల్లా శిశు సంక్షేమ అధికారి నర్సింహారావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీరరాఘవులు, ఆర్ఐ నారాయణ రాజు, చైల్డ్ వెల్ఫేర్ అధికారి కిరణ్మయి, కో ఆర్డినేటర్ చైతన్య, రేవతి, వినోద్, తేజస్వీని పాల్గొన్నారు.

దాస్‌తండాలో ఘనంగా తీజ్

తీజ్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 17 : మండల పరిధిలోని దాస్‌తండాలో గిరిజనుల సాంప్రదాయ పండుగైన తీజ్‌ను శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తూ వెళ్లి మొలకల బుట్టలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ధరావత్ వెంకన్ననాయక్, గ్రామస్తులు నునావత్ సేటు, బాలు, బిక్కుసింగ్, దాస్య, సోమ్లా, బాలు, పాండు, చాంప్ల, జలేందర్ పాల్గొన్నారు.

తీజ్ పండుగలో భాగంగా మొలకల బుట్టలు ఎత్తుకొస్తున్న గిరిజన యువతులు

ప్రజాపాలన విద్యుత్ దరఖాస్తుల సవరణకు అవకాశం

సూర్యాపేట(ఆత్మకూర్.ఎస్), ఆగస్టు 17 : ప్రజాపాలనలో విద్యుత్ సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్న కొందరు లబ్ధిదారులకు గతంలో సైట్‌లో కరెంట్ పాట్ అప్లైడ్ అని ఉన్న వాటిని సరి చేసుకునేందుకు అవకాశం ఉందని ఎంపీడీఓ ఖాసీమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాట్ అప్లైడ్ అని ఉన్న వారికి సబ్సిడీ రావడం లేదు కాబట్టి అప్షన్‌ను సరి చేసుకునే అవకాశం ఉన్నందున దరఖాస్తుదారులు విద్యుత్ బిల్లు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, మొబైల్ ఫోన్‌తో ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లో తప్పులున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీకాంత్‌గౌడ్

శ్రీకాంత్‌గౌడ్

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 17 : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నాగారం మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ శనివారం నియామకపత్రం అందించింది. తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బీసీ సంక్షేమ శాఖ చైర్మన్ బుర్ర వెంకటేశానికి కృతజ్ఞతలు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 17 : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, మండల పరిషత్, ఎయిడెడ్‌లో పనిచేసే వారు ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు చేసుకోవాలని డీఈఓ అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఈ నెల 30న సాయంత్రం 5 గంటల లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి కేటగిరి నుంచి ఒక ప్రతిపాదన మాత్రమే పంపాలని తెలిపారు. 1)గెజిటెడ్ హెడ్ మాస్టర్ 2) స్కూల్ అసిస్టెంట్ కేటగిరీ 3) సెకండరీ గ్రేడ్ టీచర్లకు సంబంధించి కేటగిరీల వారీగా దరఖాస్తులను పంపాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు డీఈఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అర్హులకు వెంటనే రేషన్ కార్డులు అందించాలి : సైదులు

మేళ్లచెర్వు, ఆగస్టు 17 : అర్హులకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ కొత్త కార్డుల కోసం చాలా కాలంగా నిరుపేదలు ఎదురు చూస్తున్నారన్నారు. ఆయన వెంట ఎల్లయ్య, జానీ ఉన్నారు.

కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి : రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి

చివ్వెంల, ఆగస్టు 17 : కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని బీబీగూడెం శివారులో గల సుగుణ స్మార్ట్ సిటీలో శనివారం కాలనీవాసులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి, స్మార్ట్ సిటీ కమిటీ అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు అపహరణ

- దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన యువకులు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 17 : జిల్లా కేంద్రంలో శనివారం వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసును అపహరించి పరారవుతున్న దొంగను స్థానిక యువకులు వెంబడించి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన చంద్రకళ పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డు మీదుగా డీ-మార్ట్‌కు కాలినడకన వెళ్తుంది. చాలా దూరం నుంచి దొంగ ఆమెను గమనిస్తూ బైక్‌పై వెంబడించి మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును లాక్కుని పారిపోతున్నాడు. వృద్ధురాలు కేకలు వేయడంతో పక్కనే ఉన్న యువకులు తమ బైక్‌లపై దొంగను కొంత దూరం వరకు వెంబడించి పట్టుకున్నారు. అనంతరం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కాగా దొంగ ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తిగా చెబుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

చింతలపాలెం, ఆగస్టు 17 : మండల పరిధిలోని శోభనాద్రిగూడెంలో పేకాట స్థావరంపై శనివారం పోలీసులు దాడులు జరిపారు. సూరంశెట్టి చెన్నకేశవరావుకు చెందిన కోళ్ల ఫారంలో ఐదుగురు వ్యక్తులు పేకాడుతున్నారని సమాచారం మేరకు దాడులు జరిపారు. నలుగురు వ్యక్తులు పారిపోగా, ఒకరు పట్టుబడ్డారు. రూ.500 నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులకు ఈనెల 21న ఇంటర్వ్యూలు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 17 : జిల్లాలో ఎంఎల్‌హెచ్‌పీ (11) పోస్టులకు జాతీయ ఆరోగ్య మిషన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేయుటకు ఎంబీబీఎస్, బీఏఎంఎస్ (ఆయూష్) అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూ పద్ధతిన ఎంపిక నిర్వహించనున్నామని డీఎంహెచ్ఓ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ సూర్యాపేట పేరు మీద రూ.500 డీడీ తీసుకొని కలెక్టరేట్‌లోని రూమ్ నెం.25లో గల డీఎంహెచ్ఓ కార్యాలయానికి ఈ నెల 21న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

తిరుమలగిరి, ఆగస్టు 17 : మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రెండు 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను శనివారం విద్యుత్ సిబ్బంది అమర్చారు. గ్రామంలో ఓవర్ లోడ్‌తో విద్యుత్ సమస్యలు నెలకొంటున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరించినట్లు వారు తెలిపారు.

తాటిపాముల గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

వైభవంగా అయ్యప్ప ఆలయ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

పూజల్లో పాల్గొన్న దంపతులు

నేరేడుచర్ల, ఆగస్టు 17 : పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, అగ్నిమదనం వంటి పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిన వెంకట్‌రెడ్డి, స్థల దాత కృష్ణారెడ్డి, శ్రీధర్, సురేశ